**D 011**

**DISTRICT COMMON EXAMINATION BOARD**

**ప్రీ ఫైనల్ పరీక్షలు - మార్చి - 2015**

**సాంఘీకశాస్త్రం - పేపర్ - 2**

**(తెలుగు మీడియం)**

**పార్ట్ - ఎ**

**తరగతి : 10 వ** **(మార్కులు : 35)** **సమయం : 2 గం॥**


## SECTION – I (Marks : 10)

సూచన : ఈ క్రింది ప్రతి గ్రూపు నుండి కనీసం రెండు ప్రశ్నల చొప్పున మొత్తం ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

### *Group – A*

1. రెండు ప్రపంచ యుద్ధాలలో 'విధ్వంసం జరిగిన తీరు'ను సంక్షిప్తంగా తెలుపుము.

2. ఈ క్రింది పటమును పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.




1) పటంలోని డచ్ ఈస్ట్ ఇండీస్ పిలువబడే ప్రదేశం నేడు ఏ పేరుతో కలదు ?
2) జపాన్ ఆక్రమణ భారతదేశం వైపు ఏ దేశం వరకు జరిగింది ?

3. "1949లో చైనా ప్రజల గణతంత్రం ఏర్పడింది. ఇది మహిళల రక్షణకు, వాళ్ళ హక్కులను కాపాడే చట్టాలను చేసింది. దీని వల్ల మహిళలు వివిధ రంగాలలో పురుషులతో సమాన హోదా పొందగలిగారు."


ప్రశ్న :- మన దేశ స్వాతంత్ర్యానంతరం మహిళల అభివృద్ధికై జరిగిన కార్యక్రమాలపై నీ అభిప్రాయం ఏమి ?

**[ Turn Over**

4. "ముస్లిం లీగ్" మనదేశంలో 1937 - 47 ల మధ్య బలపడిన విధమును కొన్ని వాక్యాలలో తెలుపుము ?

## Group – B

5. ఆయుధ పోటీ





ప్రశ్న :- ఆయుధ తయారీలో యూరప్ దేశాలు మరింతగా పోటీపడటానికి గల కారణాలు ఏమిటో వివరించండి.

6. "ప్రామథ రంజన్ ఠాకూర్ మాటల్లో "కుల వ్యవస్థని నిషేధించకుండా అంటరానితనాన్ని ఎలా నిషేధిస్తారో నాకు అర్థం కావడం లేదు. అంటరానితనం అనేది కుల వ్యవస్థ అనే వ్యాధి యొక్క లక్షణం మాత్రమే."

ప్రశ్న :- కుల వ్యవస్థ అంటరానితనాన్ని ప్రోత్సహిస్తుంది అన్న దానిపై నీ అభిప్రాయమేమి ?

7.

*1952, 1962 ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు గెలుచుకున్న స్థానాలు*




[Contd. .. 3rd

ప్రశ్న :- భారత ప్రజాస్వామ్యం ప్రారంభంలో కాంగ్రెసేతర పార్టీలు భారత రాజకీయాలపై చూపిన ప్రభావం ఎలా ఉంది ?

8. బంగ్లాదేశ్ అవతరణ భారతదేశం నిర్వహించిన పాత్రను క్లుప్తంగా తెలుపుము.

## SECTION – II (Marks : 4)

సూచన : ఈ క్రింది వానిలో ఏవైనా నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

9. "ఆపరేషన్ బ్లూస్టార్" గురించి వ్రాయుము.

10. 'భోపాల్ గ్యాస్ దుర్ఘటన'లో ప్రభుత్వ వైఫల్యంపై వివరణ ఇవ్వండి.

11. "పాలస్తీనా, ఇజ్రాయేల్ పరస్పరాధారులు పశ్చిమ ఆసియా శాంతికి విఘాతం కలిగిస్తున్నాయి" అన్న అంశంపై నీ అభిప్రాయమేమి ?

12. భారత రాజ్యాంగ సభ షెడ్యూల్డు కులాలు ప్రతినిధుల ప్రాతినిధ్యం ఎంత ?

13. వియత్నాంలో వ్యవసాయోత్పత్తుల పెరుగుదల కొరకు ఫ్రెంచివారు చేసిన కృషి ఫలితం ఏమిటి ?

14. 'ఏజెంట్ ఆరెంజ్' యొక్క కొన్ని దుష్ఫలితాలను తెలుపుము.

## SECTION – III (Marks : 16)

సూచన : ఈ క్రింది వానిలో ప్రతి గ్రూపు నుండి కనీసం రెండు ప్రశ్నల చొప్పున మొత్తం నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

### *Group – A*

15. 20వ శతాబ్దంలో "స్టాలిన్" రష్యాను అభివృద్ధిపరచిన విధమును వివరింపుము.

16. ఒక దేశ సహజ వనరులు ఆ దేశ అభివృద్ధికే వినియోగించాలన్న నైజీరియా ప్రజల వాదనను మీరు సమర్థించగలరా ? కారణాలతో వివరించండి.

17. అడాల్ఫ్ హిట్లర్‌కి ఉత్తరం

హెర్ హిట్లర్

బెర్లిన్,

జర్మనీ

ప్రియమైన మిత్రమా,

మానవాళికోసం నీకు ఉత్తరం రాయమని మిత్రులు నన్ను ఒత్తిడి పెడుతున్నారు. నా నుంచి ఉత్తరం అసందర్భంగా ఉంటుందన్న అభిప్రాయంతో వారి అభ్యర్థనలను తోసిపుచ్చుతూ వచ్చాను. అయితే నేను లెక్కలు వేయటం మాని నా విన్నపాన్ని మీకు తెలియచేయాలి.

[ Turn Over

మానవాళిని ఆటవిక దశకి దిగజార్చే యుద్ధాన్ని నివారించగల వ్యక్తి ప్రపంచంలో మీరు ఒక్కరే అన్నది స్పష్టంగా ఉంది.

మీ ఆశయం మీకు ఎంత ముఖ్యమైనది అయినప్పటికీ దానికి ఇంతటి మూల్యం చెల్లించాలా ? హింసను కావాలని తిరస్కరించి ఎంతో కొంత విజయాలు సాధించిన వ్యక్తిగా నేను చేస్తున్న విన్నపాన్ని ఆలకిస్తారా ?

మీకు రాయటంలో ఏదైనా తప్పు జరిగితే మన్నించండి.

మీ

ఎం.కె. గాంధీ

మూలం : మహాత్మాగాంధీ సంకలిత రచనలు సంపుటి 76 : 31 మే. 1939 - 15 అక్టోబరు, 1939

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

1) మహాత్మాగాంధి ఈ ఉత్తరాన్ని ఏ యుద్ధ ప్రారంభంలో ఈ లేఖ వ్రాసారు ?
2) హింస ద్వారా కాకుండా ఎలాంటి విజయాలు మహాత్మాగాంధి సాధించారు ?
3) 'యుద్ధం' మానవాళికి చేసే నష్టాలు ఏవి ?
4) ఈ ఉత్తరం ద్వారా మహాత్ముడు హిట్లర్ నుండి ఆశిస్తున్నదేమిటి ?

18. రెండవ ప్రపంచ యుద్ధానంతరం జరిగిన సైనిక ఒప్పందాల ముఖ్య లక్షణాలను వ్రాయుము.

## *Group – B*

19. స్వాతంత్ర్యానంతర కాలంలో 'మతం' రాజకీయాలపై చూపిన ప్రభావమును తెలుపుము.
20. అధ్యక్ష తరహా కంటే పార్లమెంటరీ తరహా ప్రభుత్వం ఎలా మనకు ప్రభావవంతమైనదో తెలుపుము ?
21. "ప్రతి సమాచారాన్ని ప్రభుత్వం వెల్లడి చేయకుండా ఉండే అవకాశాన్ని సమాచార హక్కు చట్టం కల్పిస్తోంది."

    ప్రశ్న :- సమాచార హక్కు చట్టం ప్రకారం ఎలాంటి విషయాలు ప్రభుత్వం అందరికీ వెల్లడించనవసరం లేదో తెలపండి.
22. సారా నిషేధ ఉద్యమంలో మహిళలు నిర్వహించిన పాత్రను ఉదాహరణలతో వివరించండి.

## SECTION – IV (Marks : 5)

23. మీకివ్వబడిన ప్రపంచ పటంలో క్రింది వానిని గుర్తించండి.

ఎ) 1. జర్మనీ 2. నైజీరియా 3. నల్ల సముద్రం 4. న్యూయార్క్ 5. బ్రెజిల్

(లేదా)

బి) 1. వియత్నాం 2. ఫ్రాన్స్ 3. బాల్టిక్ సముద్రం 4. కాంగో 5. వెనిజులా

Regd. No. [ ] **D 011 (A)** Marks : [ ]

**DISTRICT COMMON EXAMINATION BOARD**

**ప్రీ ఫైనల్ పరీక్షలు - మార్చి - 2015**

**సాంఘికశాస్త్రం - పేపర్ - 2**

**పార్ట్ - బి**

**తరగతి : 10 వ** (మార్కులు : 15) **సమయం : $\frac{1}{2}$ గం॥**

---

I. ఈ క్రింది ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానాలు ఇవ్వబడినవి. వానిలో సరియైన సమాధానమును సూచించు అక్షరమును ఎదురుగానున్న బ్రాకెట్టునందు గుర్తించుము. $20 \times \frac{1}{2} = 10$

1. రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణంగా భావించబడింది. [ ]

   A) ఆస్ట్రియాపై హిట్లర్ దాడి B) ఆయుధాల పోటీ

   C) యూదులపై దాడి D) పోలండ్‌పై జర్మని ఆక్రమణ

2. కమ్యూనిస్ట్ విధానాలతో ప్రేరణ పొందిన భారతీయ నాయకులు [ ]

   A) M.N. రాయ్ B) వల్లభాయ్ పటేల్

   C) గాంధీ D) ఎవరూ కాదు

3. సన్-యెట్-సన్ చైనా సమస్యలను అధికమించడానికి ఏర్పరచిన కార్యాచరణ పథకంలోని అంశాలు

   1) సన్ 2) చుయి 3) మిన్ 4) టున్ [ ]

   A) 1, 2 మాత్రమే B) 1, 3 మాత్రమే

   C) 1, 4 మాత్రమే D) 1, 2, 3 లు

4. భారత ప్రభుత్వం రాజభరణాన్ని, బిరుదులను రద్దు చేయడం ఎపుడు జరిగింది [ ]

   A) 1956 B) 1975 C) 1971 D) 1984

5. 2014లో ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల సంఖ్య 193 అయితే, అది ఏర్పడినపుడు సభ్యుల సంఖ్య [ ]

   A) 54 B) 57 C) 45 D) 49

6. జర్మనీని గొప్పదేశంగా చేయడానికి 1870 తర్వాత బిస్మార్క్ ఈ దేశాన్ని యూరప్‌లో ఒంటిరిని చేయాలనుకున్నాడు. [ ]

   A) ఇంగ్లండ్ B) ఫ్రాన్స్ C) రష్యా D) పోర్చుగల్

[ Turn Over

7. అలీనోద్యమం మొదటి సమావేశం ఎక్కడ జరిగింది [ ]
   A) బెల్‌గ్రేడ్ B) లుసాకా C) కైరో D) కొలంబో

8. రెండవ ప్రపంచ యుద్ధాన్ని 'ప్రజల యుద్ధం'గా భావించిన భారత రాజకీయ పార్టీ [ ]
   A) భారత జాతీయ కాంగ్రెస్ B) ముస్లిం లీగ్
   C) కమ్యునిస్ట్ పార్టీ D) ప్రజాస్వామ్య కార్మిక పార్టీ

9. జర్మనీ పార్లమెంట్‌ను ఇలా వ్యవహరిస్తారు. [ ]
   A) డైట్ B) కాంగ్రెస్ C) రీచ్‌స్టాగ్ D) డ్యూమా

10. 
   ఇది ఏ రాష్ట్ర పటం [ ]
   A) కేరళ
   B) అస్సాం
   C) ఒడిసా
   D) నవ్యాంధ్రప్రదేశ్

11. 2001 - 13 సం॥ల మధ్య జరిగిన రాజ్యాంగ సవరణలు [ ]
   A) 15 B) 7 C) 22 D) 17

12. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలు సవరించకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. వాటిని గుర్తించండి.
   1) ప్రభుత్వ నిర్మాణం 2) సమాఖ్య లక్షణం
   3) ఉన్నతమైన రాజ్యాంగం 4) సర్వసత్తాక దేశం [ ]
   A) 1, 2 B) 2, 3, 4 C) 1, 2, 3, 4 D) 1, 3, 4

13. రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘం సభ్యులు [ ]
   A) ఫజల్ అలీ B) K.M. ఫనిక్కర్
   C) హృదయనాథ్ కుంజ్రు D) పై వారందరూ

14. రాజకీయ పార్టీలు సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం ద్వారా పాలించడం అనే కొత్త ధోరణి ఎవరి ఎన్నికతో ప్రారంభమయింది. [ ]
   A) Dr. రాజేంద్రప్రసాద్ B) హమీద్ అన్సారీ
   C) నీలం సంజీవరెడ్డి D) K.R. నారాయణ్

[Contd. .. 3rd

15. ఇటీవల కాలంలో ఏ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించబడింది. [ ]

A) 2013 B) 2014 C) 2015 D) 2011

16. వామపక్ష ప్రభుత్వం ఈ రాష్ట్రంలో కౌలుదార్ల హక్కులను కాపాడటానికి 'ఆపరేషన్ బర్గా' ను చేపట్టింది. [ ]

A) ఒడిషా B) పశ్చిమ బెంగాల్

C) బీహార్ D) అసోం

17. జర్మనీని బలహీన పరిచేందుకు 1919 సంవత్సరంలో జరిగిన సమావేశం [ ]

A) శాన్‌ఫ్రాన్సిస్కో మిత్రదేశాల సమావేశం

B) ఫ్రాంక్ ఫర్ట్ సంధి సమావేశం

C) వర్సయిల్స్ శాంతి సమావేశం

D) ఇవేవీకాదు

18. గ్లాస్‌నోస్త్ సంస్కరణలను ఈ దేశ ప్రజల స్వేచ్ఛను విస్తరించడానికి ఆరంభించారు [ ]

A) ఫ్రాన్స్ B) ఇండియా C) చైనా D) రష్యా

19. 'సైలెంట్ వ్యాలీ ఉద్యమం' వీటి పరిరక్షణ కొరకు చేపట్టబడింది [ ]

A) జంతువులు, మొక్కలు B) పక్షులు, సరీసృపాలు

C) కీటకాలు D) కట్టడాలు

20. 'సమాచార హక్కు చట్టం' ప్రభుత్వం యొక్క పనులలో దీనిని పెంపొందిస్తుంది. [ ]

A) శ్రద్ధ B) పారదర్శకత

C) నిర్లక్ష్యం D) ఇవన్నీ

**II. ఈ క్రింది ఖాళీలను పూరించుము.** $5 \times \frac{1}{2} = 2\frac{1}{2}$

21. మహిళలకు సమానత్వం సాధించడంలో ______________ లభించడం ఒక పెద్ద ముందడుగు.

22. తాస్కెండ్ ఒప్పందం ______________ దేశాల ప్రధానుల మధ్య 1960లో జరిగింది.

[ Turn Over

23. హిందీ వ్యతిరేక ఉద్యమం ______________ రాష్ట్రంలో ప్రధానంగా ప్రారంభమయింది.

24. ప్రస్తుత ఎన్నికల ప్రధాన అధికారి ______________

25. ______________ ద్వారా న్యాయకోవిదులు, అధికారులు, అనధికార ప్రముఖుల సమక్షంలో, సృహృద్భావ వాతావరణంలో, పరస్పర అంగీకారంతో తగాదాలు, వివాదాలను పరిష్కరించుకోవచ్చు.

**III.** ఈ క్రింది వానిని జతపరచుము. **$5 \times \frac{1}{2} = 2\frac{1}{2}$**

| Group - A | | Group - B |
|---|---|---|
| 26. ఆర్థిక మాంద్యం | [ ] | A) 1990 |
| 27. నైజీరియా స్వాతంత్ర్యం | [ ] | B) 2002 |
| 28. ఆర్థిక సరళీకరణ విధానాలు | [ ] | C) 1963 |
| 29. న్యాయసేవా ప్రాధికార సంస్థ చట్టం | [ ] | D) 1929 |
| 30. మేరాపైబీ ఉద్యమం | [ ] | E) 1970 |